**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.27-07-2020న సోమవారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/58- విజయవాడ నగరం దేశంలో ఒక అత్యంత వేగంగా విస్తరిస్తున్న నగరాలలో ఒకటి. ఈ నగరంలో 10 లక్షల పైబడి జనాభా కలిగి, అత్యధిక జనసాంద్రతతో ఉన్నది. ఈ నగరం కృష్ణానది ఒడ్డున ఉండుట వలన తరచుగా వరదలు సంభవిస్తుంటాయి మరియు అకాల వర్షాలు, బుడమేరు వాగు పొంగుట తదితర విపత్తుల వలన నగరంలో పలు కాలనీలు, నివాస ప్రాంతాలు తరచుగా జలమయం అవుతూ ఉంటాయి. అంతేకాక నగరంలో కొండ ప్రాంతాలు ఉండుట వలన అప్పుడప్పుడు కొండరాళ్ళు జారి నివాస గృహాలపై పడుట వలన నష్టము జరుగుతుంది. అంతేకాక వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు మరియు వర్షాకాలంలో పలు సీజనల్ వ్యాధులు తరచుగా సంభవిస్తుంటాయి.

విజయవాడ నగరపాలక సంస్థ తరచుగా సంభవించే వివిధ విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నది. ఇటీవల వాతావరణం పరిస్థితుల వలన విపత్తులు తరచుగా సంభవిస్తున్నాయి. రాష్ట్ర విపత్తు నిర్వహణ (APDMA) మరియు UNDP వారి సహకారంతో విజయవాడ నగరపాలక సంస్థ విపత్తు నిర్వహణను బలోపేతం చేసుకోవాలసే ఆలోచనలో భాగంగా UNDP వారి ఆర్ధిక, శాస్త్ర సాంకేతిక సహాయంతో విపత్తుల నిర్వహణ ప్రాజెక్ట్ అమలు జరుగుతున్నది.

విపత్తు నిర్వహణలో శాస్త్ర సాంకేతికతను పెంపొందించుకొని సమర్ధవంతంగా విపత్తులను ఎదుర్కోవాలసే ప్రతిపాదనలో భాగంగా నగర అత్యవసర కేంద్రం (EOC) నగరపాలక సంస్థలో ఏర్పాటు చేయడమైనది. ఈ EOC లో VIDEO-WALLS వాతావరణ పరిశీలన మరియు విపత్తు పర్యవేక్షణ, నిర్వహణ చేయబడుతుంది. ఈ EOC లో VIDEO-WALLS ఏర్పాటుకు 3 ప్రతిపాదనలు కోరగా తక్కువ ధరతో M/s. మైక్రో కేర్ Computers Pvt.Ltd., వారు Rs.20,11,171/- (Twenty lakh eleven thousand one hundred seventy one rupees only) రూపాయలకు VIDEO-WALLS ఏర్పాటు చేయుటకు అంగీకరించి యున్నారు.

**(File No.Rc/Voice/811330/19)**

పైన తెలిపిన విషయము ఆర్ధికమైనది కావున ఈ విషయము స్టాండింగ్ కమిటీ వారికి పరిశీలనార్ధం మరియు ఆమోదం కొరకు పంపడమైనది.

2/59- విజయవాడ నగరపాలక సంస్థ నగర పౌరుల సమస్యలను పరిష్కరించు క్రమములో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని సమస్యను త్వరితగతిలో పరిష్కరించుటకు అవసరమగు అన్ని చర్యలను తీసుకొనుట జరుగుచున్నది. విజయవాడ నగరపాలక సంస్థ నందు గతములోనే కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయుట జరిగినది. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగరములోని అనేక కార్యక్రమాలను మానిటర్ చేయుట, సమస్యలను గుర్తించుట జరుగుచున్నది. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు సోషల్ మీడియా అనగా వాట్స్ అప్, టెలిగ్రాం, ఫేస్ బుక్ మొదలగు సాధనముల ద్వారా వచ్చు సమస్యలను సంబంధిత అధికారులకు చేరవేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించుట జరుగుచున్నది. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఈ క్రింది పనులను మానిటర్ చేయుట జరుగుచున్నది.

1. సోషల్ మీడియా (వాట్స్ అప్, టెలిగ్రాం, ఫేస్ బుక్, టెలిగ్రాం) ద్వారా వచ్చు సమస్యలను సంబంధిత అధికారులకు చేరవేయుట మరియు మానిటర్ చేయుట
2. Web crawler ద్వారా వచ్చు నగర పాలక సంస్థ పై వచ్చు వార్తలను గుర్తించుట
3. CC కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాల చిత్రాలను మరియు వీడియో లను మానిటర్ చేయుట
4. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వాటర్ టాంకర్ వాహనముల ట్రాకింగ్ చేయుట.
5. డాష్ బోర్డును అప్డేట్ చేయుట
6. స్పందన, 103, గ్రీవెన్స్ లు , SLA ల పరిష్కారము లకు సంబంధిత అధికారులతో మానిటర్ చేయుట
7. అనేక ప్రాజెక్ట్ లకు సంబంధించి ప్రగతిని మానిటర్ చేయుట
8. వాతావరణ పరిస్థితులను మానిటర్ చేయుట
9. ట్రాఫిక్ మేనేజ్మెంట్

ఈ పరిస్థితులలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను బలోపేతం చేయు ఉద్దేశ్యముతో SCR No.62, Dt.30-10-2019 నందు స్థాయీ సంఘం వారి ఆమోదముతో ఈ క్రింది సిబ్బంది సేవలను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో వినియోగించుకొనుట జరుగుచున్నది.

| | | | |
|---|---|---|---|
| 1) | టీం లీడర్స్ | -- | 2 |
| 2) | టెక్నికల్ ఆపరేటర్లు | -- | 2 |
| 3) | నెట్ వర్క్ ఇంజనీర్ | -- | 1 |

పై సిబ్బంది సేవలను వినియోగించుకొనుట ద్వారా నగరపాలక సంస్థ, నగర ప్రజల సమస్యలను పరిష్కరించుటలోను, అభివృద్ధి పనులను సమీక్షించుటలోను పురోగతిని సాధించడమైనది. ఈ క్రమములో పై నుదహరించిన 5 గురు సిబ్బంది కాలపరిమితి 31-07-2020 వ తేదీతో ముగియనున్న దృష్ట్యా, వారి సేవల ఆవశ్యకత దృష్ట్యా, వారి సేవలను కొనసాగించవలసి యున్నది. ఈ సిబ్బంది యొక్క జీతభత్యములను ఈ క్రింది విధముగా నిర్ధారించి చెల్లించుట జరుగుచున్నది.

| | | | |
|---|---|---|---|
| 1) | టీం లీడర్స్ | -- | రూ.25,000/- నెలకు. |
| 2) | టెక్నికల్ ఆపరేటర్లు | -- | రూ.17,500/- నెలకు. |
| 3) | నెట్ వర్క్ ఇంజనీర్ | -- | రూ.25,000/- నెలకు. |

పై తెలిపిన టెక్నికల్ ఆపరేటర్ కి వేతనమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం G.O.Rt.No.30, Dt.18-01-2019 ప్రకారము నిర్ధారించడమైనది. అటులనే టీం లీడర్ మరియు నెట్ వర్క్ ఇంజనీర్ ల వేతనములను ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ మరియు IT & Communication డిపార్టుమెంటు నందు చెల్లించనున్న వేతనములతో బేరీజు వేసి వీరు చేయు సేవల ఆధారముగా రాబోవు సంవత్సర కాలమునకు ప్రస్తుతమున్న రూ.25,000/-ల స్థానములో రూ.30,000/- నిర్ధారించడమైనది.

ఈ వేతనముల ఆధారముగా ఇద్దరు టీం లీడర్లు, ఇద్దరు టెక్నికల్ ఆపరేటర్లు, ఒక నెట్ వర్క్ ఇంజనీర్ సేవలను ఒక సంవత్సర కాలం పాటు పొడిగించుటకు అవసరమగు ఖర్చు ఈ క్రింది విధముగా ఉండునని స్థాయీ సంఘం వారికి సమర్పించడమైనది.

| | | |
|---|---|---|
| టీం లీడర్ | - 2 x 12 నెలలు x 30,000 | 7,20,000 |
| నెట్ వర్క్ ఇంజనీర్ | - 1 x 12 నెలలు x 30,000 | 3,60,000 |
| టెక్నికల్ ఆపరేటర్లు | - 2 x 12 నెలలు x 17,500 | 4,20,000 |
| | | **15,00,000** |
| | EPF ఎంప్లాయి కాంట్రిబ్యూషన్ (పరిమితి రూ.15,000/-) | 1,17,000 |
| | ESI ఎంప్లాయి కాంట్రిబ్యూషన్ (పరిమితి రూ.21,000/-) | 38,220 |
| | GST @ 18% | 2,70,600 |
| | కాంట్రాక్టర్ ప్రాఫిట్ @ 5% | 75,000 |
| | L.S. ప్రొవిజన్ | 780 |
| | **మొత్తము =** | **20,01,000** |

కావున, ప్రస్తుతం పని చేయుచున్న ఇద్దరు టీం లీడర్లు, ఇద్దరు టెక్నికల్ ఆపరేటర్లు మరియు ఒక నెట్ వర్క్ ఇంజనీర్ సేవలను నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు వినియోగించుకొని నగర ప్రజల సమస్యలు సత్వర పరిష్కారమునకు మరియు అభివృద్ధి పనులను సమీక్షించుటకు వీరి సేవలను ఒక సంవత్సర కాలము పాటు అనగా ది.01-08-2020 నుండి ది.31-07-2021 వరకు పొడిగించుటకు, దీనికి అవసరమగు ఖర్చు రూ.20.01 లక్షల రూపాయలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయు నిమిత్తం ఆమోదము కొరకు స్థాయీ సంఘం వారి ముదుంచడమైనది.

(Rc.E3-112029/2020)

3/60- డైరెక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, గుంటూరు వారి సర్క్యులర్ ఆర్.ఒ.సి.నెం.11023/7/2018-J-sec (1899185/2018-J1), తేది:23-11-2018 ననుసరించి, పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీరింగు డిపార్టుమెంటు 1961 అప్రెంటీస్ యాక్టు క్రింద, విజయవాడ నగరపాలక సంస్థలో 18 మంది గ్రాడ్యుయేట్ ఇంజనీరు అప్రెంటీస్ లను ఒక సంవత్సర కాలము పాటు, నెలకు ఒక్కొక్కరికి రూ.22,920/- లు స్టైఫండ్ గా చెల్లింపు పద్ధతిపై తీసుకొనుట జరిగినది. స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.657, తేది:19-02-2019 ద్వారా సదరు అంశమును ఆమోదించుట జరిగినది.

ది: 02-01-2019 న విజయవాడ నగరపాలక సంస్థలో చేరిన 18 మంది గ్రాడ్యుయేట్ ఇంజనీరు అప్రెంటీస్ లలో 9 మంది రాజీనామా చేసిన విషయమును కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, గుంటూరు వారికి లేఖ నెం.ఆర్.సి.సి.ఇ-106605/2015, ది. 04-11-2019 మరియు 19-12-2019 ద్వారా తెలియపర్చి ప్రస్తుతము అప్రెంటీస్లు గా పని చేయుచున్న GEA లకు, ఒక సంవత్సర కాలము అప్రెంటీస్ పూర్తి అయిన సందర్భముగా వారి అప్రెంటీస్ షిప్ ను మరియొక సంవత్సరము పాటు పొడిగించుటకు ప్రభుత్వము వారి అనుమతిని పొంది ఈ ఆఫీసునకు కమ్యూనికేట్ చేయవల్సిందిగా కోరడమైనది మరియు లేఖ Roc.No.11023/7/2018-J Sec (1899185/2018-J1), తేది:26-11-2019 ద్వారా కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, గుంటూరు వారు కోరిన వివరణ రిపోర్టును కూడా, ఈ ఆఫీసు లేఖ నెం. Rc.CE-106605/2015, ది:19-12-2019 ద్వారా పంపుట జరిగినది.

కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, గుంటూరు వారి నుండి ఏ విధమైన ఉత్తర్వులు రాని కారణముగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.95, ది:12-02-2020 ద్వారా గ్రాడ్యుయేట్ ఇంజినీరు అప్రెంటీస్ ల సేవలను ది: 02-01-2020 నుండి 3 నెలల పాటు పొడిగింపునకు ఆమోదించుట జరిగినది.

విజయవాడ నగరపాలక సంస్థ నందు ఉన్న 20 అసిస్టెంట్ ఇంజినీర్ల పోస్టుల ఖాళీల దృష్ట్యా మరియు ప్రభుత్వ ఆదేశములను అనుసరించి వార్డ్ అమెనిటీస్ సెక్రటరీ ల సేవలు ఫీల్డు కే పరిమిత మైనందున మరియు విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టుచున్న పనుల దృష్ట్యా ప్రస్తుతము పని చేయుచున్న నలుగురు గ్రాడ్యుయేట్ ఇంజినీరు అప్రెంటీస్ ల సేవలు నగరపాలక సంస్థలోని ఇంజినీరింగు విభాగములోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల విభాగములలో పని చేయుచూ, ఇంజినీరింగు పనులకు సంబంధించిన నాణ్యతా, పరిమాణాలు తనిఖీ చేయుచూ, పన్నులు చెల్లించుచున్న ప్రజలకు నాణ్యతా ప్రమాణాలతో సౌకర్యాలను కల్పించుటకు, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ఇంజినీరింగు ఉద్యోగుల సేవలను ఉపయోగించుట జరిగినది మరియు భవిష్యత్తులో కూడా నగరపాలక సంస్థకు క్రింది స్థాయి ఇంజినీరింగు అధికారుల సంఖ్య తక్కువగా ఉన్నందున, వీరి సేవలు అవసరత దృష్ట్యా కొనసాగించుటకు, ఈ క్రింద తెల్పిన అంశముల ఆమోదము కొరకు స్థాయీ సంఘము ముందు ఉంచడమైనది.

1. నలుగురు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ఇంజినీర్ల సేవలను మార్చి మాసము తరువాత కూడా కొనసాగించినందున, వారికి ఏప్రియల్ 2020 నుండి ఆగష్టు 2020 వరకు అనగా 5 నెలల కాలమునకు గతములో చెల్లించిన వేతనం ప్రకారము నెలకు ఒకరికి రూ.22,920/- చొప్పున అగు మొత్తము రూ.4,58,400/- ను M/s. Bharat Security Force అను ఏజెన్సీ ద్వారా 1% కమిషన్ తో కలిపి అగు మొత్తము రూ.4,62,984/- లు చెల్లించుటకు
2. తదుపరి నలుగురు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ఇంజినీర్ల సేవలను సెప్టెంబర్ 2020 నుండి మార్చి 2021 వరకు టెండర్లు పిలిచి తీసుకొని కొనసాగించుటకు కావలసిన మొత్తము రూ.6,73,850/- లు మంజూరు చేయుటకు పరిపాలనా ఆమోదము కొరకు ఉంచడమైనది.

కావున పై తెలిపిన 2 అంశములను ఆమోదించవలసినదిగా కోరుచూ, అంశము 1 నందు పేర్కొన్న విధముగా, ఏప్రిల్ నుండి ఆగష్టు 2020 మాసము వరకు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ఇంజినీర్లు అవసరమైనందున వారి సేవలను ఉపయోగించుకున్న అంశమును ర్యాటిఫై చేయుటకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి, పై మొత్తములు అనగా రూ.4,62,984/- లు మరియు రూ.6,73,850/- లు భరించుటకు (2020-2021 బడ్జెట్ ఎస్టిమేట్స్ నందు ప్రొవిజన్ చూపబడినది), వ్రాసిన స్థాయీ సంఘము వారి చర్చనీయాంశము, ఆమోదము మరియు అనుమతి కొరకు సమర్పించడమైనది.

(ఆర్.సి.సి.ఇ -106605/GEA/2015)

4/61- విజయవాడ నగరపాలక సంస్థలో వెహికల్ డిపో సెక్షన్ నందు వెహికల్స్ కు పంచర్లు వేయుటకు టైర్లను తొలగించడం మరియు తిరిగి ఫిక్సింగ్ చేయడానికి న్యూ మాటిక్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరిగినది. ప్రతి షిఫ్టులో రోజువారీ షుమారు 15 నుండి 20 టైర్ పంక్చర్లు వచ్చుచున్నాయి. న్యూ మాటిక్ సిస్టమ్ ను ఉపయోగించి టైర్లను తొలగించడం మరియు తిరిగి ఫిక్సింగ్ చేయడానికి, వాహనాలకు గ్రీజ్ పెట్టుటకు మరియు వాటర్ సర్వీసింగ్ చేయుటకు ప్రస్తుతం ఉన్న హెల్పర్ల యొక్క

కాంట్రాక్టు వ్యవధి జూలై-2020న ముగియుచున్నది. కావున న్యూ మాటిక్ ఆపరేషన్ యొక్క సేవలు అవసరమైనందున 5 మంది సిబ్బందిని (హెల్పర్లు) మరొక్క 8 నెలలు అనగా ది.01-08-2020 నుండి 31-03-2021 కాలం పాటు వినియోగించుకొనుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 01-08-2020 నుండి 31-03-2021వరకు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | హెల్పర్లు (5) | 5x8నెలలు = 40 పనినెలలు | 12,000.00 | 4,80,000.00 |
| | | | | 4,80,000.00 |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 15,600.00 |
| Add ప్రోవిడెంటు ఫండ్ @ 13.00% | | | | 62,400.00 |
| కాంట్రాక్టర్ ప్రీమియం @ 5.00% | | | | 24,000.00 |
| మొత్తము | | | | 5,82,000.00 |

కావున పైన పేర్కొనబడిన 5 మంది సిబ్బందిని (హెల్పర్లు) నెలకు కనీస వేతనము రూ.12,000/-లను అనుసరించి 8 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు అంచనా వ్యయం రూ.5,82,000/-లు మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు గాను ఆమోదము కోరడమైనది.
(Rc.V2-113198/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా, వారికి.

**తేది.**27-07-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘు సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.27-07-2020 సోమవారం ఉదయం గం.11-00 లకు జరిగిన స్థాయీ సంఘు సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.27-07-2020 సోమవారం ఉదయం గం.11-00 లకు జరిగిన**

**స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/58 | ఆమోదించడమైనది. |
| 2/59 | ఆమోదించడమైనది. |
| 3/60 | ఆమోదించడమైనది. |
| 4/61 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ,
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.